# ఆకటి జీవాలు

* దశిక రామారావు *

●

ఆద్రి వేసవి కాలం... —

మధ్యాహ్న కాలం అయింది ... సూర్యుడు నిప్పులను చెరిగిపోస్తున్నాడు...క్షుదార్తులను భ్రమింపచేసే భాగ్యవంతుల్లా ఎండమావులు దూరాన్ని విహారం చేస్తున్నాయి...

ముదురెక్కి మోడుబారిన ఆ పెద్ద మర్రివృక్షం మూలన ఒక బికారిణి ఒడిలో పిల్లను పెట్టుకొని భర్త కోసం ఎదురుచూస్తూంది... —

జీవితపాయలలోని మాధుర్యాన్ని...మహాదారిద్ర్యాన్ని చవిచూచి...నిరావృతమైన జీవి... ఆత్మార్పణ కోసం సంసిద్ధత పొందుతుంది...ఆమె కూడా అదే పంథాలో వుంది...కాని భగవంతుడనే అతడు ఆ బికారిణియొక్క నిశ్చితాభిప్రాయానికి భిన్నంగా బంధనాన్ని కల్పించేడు... ఆబంధనమే పాలకోసం తడవ తడవకూ తల్లిరొమ్ము చప్పరిస్తున్న ఆ పసికందు—

పసిపాప ఆతృత భావాన్ని అర్థాకటితో నున్న ఆ తల్లి తీర్చలేక కన్నీరు కారుస్తుంది...అంతకన్న ఆమెకు చేతనైనది ఆక్షణంలో తోచలేదు...—

భోగత్వంలో పడి తోడి మానవుని కష్టాలు కనుగొనలేని స్వార్థపరులు...పొట్టకూటికోసం బానిసలై పేదజీవాలను నులిపివేయుచున్న లంచగొండులు...కనబడిన స్త్రీనల్లా కామ వాంఛకు బలిచేసి తిరిగే మదోన్మత్తులు... పెచ్చు రేగి సంఘానికి చీడపురుగులులా తయారై పోయేరు...—

వారికి బీదలు తలయొగ్గి బానిసలై ...నికృష్టంగా చూడబడుతూ జీవించ వలసిన దేనా... ???

[మతంపేరిట జరిగే మారణ హోమాలకి పసికందులు, అందకత్తెలు, బికారిణులు సైతం అంకితమయ్యారు. ఆ విషాద సంఘటననే ఈ 'ఆకటిజీవాలు' కథ అందిస్తోంది.]

పట్టెడు మెతుకులులేక ఆమె ఆకటిచిచ్చును ఓపికతో భరిస్తుంది... వడిలోని పాప మాత్రం... "కేరు కేర్" మంటూ ఏడుపు సాగిస్తుంది...—.

ఆమెను సముదాయించటంకోసం ప్రయత్నిస్తూంది...—,

సాయంసంధ్యారుణ కాంతులు క్రమక్రమంగా ఆవరిస్తున్నాయి...సూర్యుడు పడమటి కొండలోకి పోతున్నాడు...అంధకారం ఆవరిస్తుంది...—.

కాని...యాచించటానికి అంటూ పోయిన ఆమె భర్త యింకా రాలేదు...—

పాపం ఆమెకేం తెలుసు ఆ నిర్భాగ్యుడు గూండాల చేతులలోపడి తలపోగొట్టుకున్నాడని...??

అలానే ఎదురు చూస్తుందే...—

అర్థవెలుతురులో...వాడిన ముఖంతో కూర్చున్న ఆమె, జీవయాత్రకు ఏమీ ప్రయత్నించలేదు.

ఐయితేనేం...శుష్కించిపోయిన పాల తిత్తులను మాత్రం ఆ పసిపాప నోటికందిస్తుంది...—

చిట్టిపాప దాన్నే చప్పరిస్తుంది...ఆమె సముదాయిస్తుంది—...

ప్రాణాధారం కోసం యాచన ప్రవాహంలో పడాలనుకున్నా...హిందూమహ్మదీయ మత కలహాల వల్ల నగరం స్థంబించి పోయింది...మతమనేపేరుతో జరుగుతూన్న హత్యాకాండ రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తుంది...—

దొరికిన ప్రతీవ్యక్తిని...ఆడ మొగ విచక్షణ లేకుండా కత్తికి ఎర చేస్తున్నారు...పసి కందులను మేడల మీదనుంచి నడివీధిలోకి విసిరివేస్తున్నారు... వృద్ధులనూ...అనాథలను చిత్రవధ చేస్తున్నారు... హిందూ స్త్రీల మానాన్ని మంగళసూత్రాన్ని హరించి జాతిభ్రష్టులను చేస్తున్నారు...—

ధనిక వర్గాల వారికేదారి తెలియని ఆ భయంకర వాతావరణంలో ఆ బీదబికారిణి చిక్కుపోయింది.

ఆలాగే ఆ మోడుబారిన చెట్టుక్రింద కూర్చొని ఆలోచిస్తుంది...—

దూరాన్ని మహాకోలాహలం ప్రారంభమైంది. హాహాకారాలు చెలరేగి పోతున్నాయి...స్త్రీలూ పిల్లలూ...దిక్కు తెలియని దివాంధకారంలో పడి అల్లాడి పోతున్నారు...ఇండ్లు తగలడిపోతున్నాయి...—

ఆమెహృదయంలో తుఫాన్ బయలుదేరింది.-

గూండాలు ఆస్తులు మూట గట్టుకుని వస్తున్నారు...ఆమె హృదయం దడదడకొట్టుకుంటూంది వళ్లు గజగజ లాడుతోంది...కళ్లుచీకట్లు కమ్ముతున్నాయి...నిర్వ్యాపారిగా అలానే కళ్లు అప్పచెప్పి చూస్తూంది...—.

గూండాలు ఆమెను సమీపించేరు...—.

"అల్లాహో అక్బర్ జిన్నాకీ జిందాబాద్"

అంటూ ఆ అనాధను...దరిద్రగొట్టరాలిని..పట్టుకుని ముందుకులాగేరు...—

వారి చేతులలోని దివిటీలు అందగత్తె అంటూ నిరూపించేయి...—.

మహానందంతో మత్తెక్కి హింసాకాండను చేస్తున్న ఆ మూర్ఖులు ఆమెచేతిలోని పసకందను ఒకవేపు విసిరివేసారు...ఆమె దుఃఖాశ్రుతనయనాలతో వారిని ప్రార్థిస్తూంది...— .

మరి కొందరు ఆమె ప్రార్థిస్తూన్నా వినక ఆ మానం కప్పుతున్న చింకిగుడ్డను కూడా ఒలచి పారేసేరు...—.

"అన్నలారా రక్షించండి" అంటూ ఆమె అతి దీనాతిదీనంగా ప్రార్థిస్తూన్నా వినక, ఆమె శీలాన్ని ఆ తుచ్ఛులు "అల్లాహో అక్బర్" అంటూ బలిగొన్నారు. .—.

ఆ స్త్రీ మూర్ఛపోయింది...—.

వారి కామతృష్ణ తీరిపోయినవెంటనే ఆమూర్ఛపోయిన బికారిణిని రజ్జువులతో ఆ చెట్టుకు బంధించి...పెట్రోలు వంటినిండా పోసి దివిటీతో అంటించేరు.......

ఆమె కాలిపోతోంది...పెద బొబ్బలు పెడుతోంది—అపాషాణహృదయాలు పిసరంతైనా కరుగలేదు...—.

శిశువుని విసిరి వేసేరు...చీరను ఒలిచేరు...శీలాన్ని భగ్నం చేసేరు...చావును ప్రసాదించేరు...

ఆమె కాలిపోతోంది...—.

వారు వికటాట్టహాసాలు చేస్తూముందుకు సాగిపోయేరు...—.

ఆమె గాత్రంలో శబ్దం వున్నంతవరకూ అరచింది...శరీరంలో సత్తువ వున్నంత వరకూ గింజుకుంది...ఫలితం లేకపోయింది...—

తెలివి తప్పి పోయింది...ఆ మూర్ఛలోనే ఆమె ప్రాణాలు యెగిరి పోయేయి...అగ్నికి భయపడిన రజ్జువులుకూడా కాలి పోయేయి...ఆమె ఒరిగిపోయింది...—.

దూరాన్ని గూండాలు తగులబెట్టిన గృహాలు తగలడిపోతున్నాయి...వెదుళ్ల పెళ పెళలు వినిపిస్తున్నాయి...—.

ఆ బికారిణి భౌతికదేహం ఒరిగిపోయి కాలిపోతోంది...—,

విసురుకు దుబ్బులో పడ్డ పాప దిశలు బద్దలు అయేలా ఏడుస్తూంది...—

వినేవారెవరు...చేసేవారెవరు...—???

అంతే...—

కథాంజలి

విడిప్రతి 0-3-0

సంవత్సర చందా 3-4-0

(ప్రత్యేక సంచికలతోసహా)